# లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20: హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది. ఉాష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

# అమెరికాలో మళ్లీ ఢీకొన్న విమానాలు.. ఇద్దరు మృతి



ఆరోజోనా: అగ్రరాజ్యం అమెరికాలో విమాన ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం స్వీకారం చేసిన నెల రోజుల వ్యవధిలోనే నాలుగు విమాన ప్రమాదాలు చోటుచేసుకోగా.. తాజాగా మరో రెండు విమానాలు ప్రమాదానికి గురయ్యాయి. ఆరిజోనా రాష్ట్రంలో రెండు చిన్న విమానాలు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు మృతిచెందారు.

2వ పేజీలో...





# అట్టహాసంగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం

-హాజరైన ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు

-ఎన్డీఏ పక్షాన పలువురు సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరు

-ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20: దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు..

2వ పేజీలో...

# స్వర్ణ గోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20: యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్కు ఆశీర్వచనం చేశారు.

# హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్



-దీని వెనుక బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్రావుల హస్తం

-మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20: సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీసీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగమూర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు.

2వ పేజీలో...

# కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి



2వ పేజీలో...

-చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం..

-మాజీ మంత్రి హరీశ్రావు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20: కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు.



# యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలు : భట్టి

యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. కేరళ తిరువ నంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని ఫైర్ అయ్యారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొం దించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగా ల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపా లన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నా రు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరి పోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మిం చుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్య ను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రా లు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమై నపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.

# కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?



నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20 : కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్లో మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్కు పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు.

## కెసిఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు: పిసిసి చీఫ్

2వ పేజీలో...

# జర్నలిస్టులకు శిక్షణ తరగతులు



-మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20: వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ప్రెస్ అకాడమి నిర్ణయించింది.

2వ పేజీలో...

పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు,



సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, ఢిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు



దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు

విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.



# కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

మొదటిపేజీ తరువాయి...

కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు,అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండించారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56,000 ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోతుందనే వాదన నమ్మశక్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ గ్రాఫ్ పూర్తిగా కిందపడిపోయి, ఫామ్ హౌజ్‌కే పరిమితం అయిపోయిందని వ్యాఖ్యానించారు. 'నీ అల్లుడు, బిడ్డ హరీష్ రావు, కవితలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఇదే మీ పార్టీ పరిస్థితిని అర్థమయ్యేలా చేస్తుంది' అంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అదృశ్యం అవుతుందని, ఆ పార్టీలో తండ్రి, కొడుకు మాత్రమే మిగిలిపోతారని గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.



ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర

# సంఘటన

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20 : దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వేషధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్చ్య పోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళుతున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రా ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలాంటిదేమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోదీ మాటలకు పవన్ కళ్యాణ్ వెనుక ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్.. రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోడీ పలకరించడం.. దానికి నవ్వుతూ పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చిన వీడియో వైరల్‌గా మారిపోయింది..అయితే, సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు ఆ వీడియోను షేర్ చేస్తూ.. అది పవన్ రేంజ్.. ప్రధాని మోడీ.. పవన్ కళ్యాణ్‌కు ఇచ్చే గౌరవం అంటూ కామెంట్లు పెడుతున్నారు.. ఇక, ప్రధాని-తన మధ్య జరిగిన చర్చను మీడియాకు వివరించారు పవన్ కళ్యాణ్.. కాషాయ దుస్తుల్లో వచ్చిన పవన్ కళ్యాణ్‌ను చూసి.. హిమాలయాలకు వెళ్తున్నారా? అని ప్రశ్నించారట ప్రధాని మోడీ.. దానికి ఇంకా సమయం ఉందంటూ సమాధానం ఇచ్చారట పవన్..



## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి20 : నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.

# హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి...

దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. 'మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యను ఖండిస్తున్నాను'' అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. నీళ్లు పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు. దోపిడీ బయట పడుతుందని హత్యలు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారన్నారు. హరీష్ రావు మానవత్వం ఉన్న మనిషేనా అని ప్రశ్నించారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారన్నారు. "స్కాముల గురించి ప్రశ్నిస్తే చంపేస్తారా? 15 నెలల నుండి కేసీఆర్ ఈ ఎవరికైనా కనిపించాడా? కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్‌కు ఎలా తెలుసు? ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా భట్టి ఒంటరి పోరాటం చేశారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి: మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హత్యకు కారకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

# అమెరికాలో మళ్లీ ఢీకొన్న విమానాలు..

మొదటిపేజీ తరువాయి...



బుధవారం ఉదయం (స్థానిక కాలమానం ప్రకారం) టస్కాన్ శివార్లలోని మారానా రీజినల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో రెండు చిన్న విమానాలు ఢీకొని నేలకూలాయని ఫెడరల్ ఎయిర్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. దీంతో ఆ భారీగా మంటలు ఎగసిపడ్డాయని చెప్పారు. ఈ ప్రమాదంలో రెండు విమానాల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు మరణించారని తెలిపారు. గత నెల రోజుల్లో అమెరికాలో ఇది ఐదో విమాన ప్రమాదం. జనవరిలో వాషింగ్టన్ సమీపంలో మిలిటరీ హెలికాప్టర్‌ను అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో 67 మంది మరణించారు. ఈ నెల మొదటివారంలో ఫిలడెల్ఫియాలో ఓ విమానం ఇండ్లపై కూలిపోయింది. దీంతో ఆరుగురు మరణించారు. గతవారం ఆరిజోనాలో లియర్‌జెట్ 35ఏ విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి జారి ర్యాంప్‌పై ఉన్న బిజినెస్ జెన్ ఢీకొట్టింది. స్కాట్‌డేల్ ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన ఈ ఘటనలో ఒకరు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారు. ఇక రెండు రోజుల క్రితం ఫిలడెల్ఫియాలో మెడికల్ ట్రాన్స్‌పోర్ట్ జెట్ విమానం కుప్పకూలడంతో ఏడుగురు మరణించగా, 19 మంది గాయపడ్డారు. కాగా, ఈ నెల 18న అమెరికా నుంచి కెనడా రాజధాని టొరంటోకు వెళ్తున్న విమానం రన్‌వేపై జారిపడిన విషయం తెలిసిందే. దీంతో ఒకరు మృతిచెందారు.

# జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

మొదటిపేజీ తరువాయి...



తెలంగాణ మీడియా అకాడమి తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్ నాంపల్లిలోనిమీడియా అకాడమీ భవనంలో ఛైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'న్యూస్‌పేపర్స్ ఆర్కైవ్స్'ను కొనసాగించాలని పాలక మండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కె. ధర్మయ్య, ఐ అండ్ పిఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ యాదగిరి కంభంపాటి, హైదరాబాద్‌లోని దూర దర్శన్ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ పి.వి. సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్స్ హెడ్ ఎస్. రమేష్ సుంకసారి, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు ఈ సమావేశానికి హాజరయ్యారు. హైదరాబాద్‌లోని చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగాధిపతి బి.వి. కృష్ణాజీ రావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యతు÷–÷–పై అజమాయిషీ, ఆడట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రవే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్ఛేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷–లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్ఛేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్ఎక్స్ఛేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.



సిద్ధిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: రోడ్డు భద్రతా నియమాలు పాటించండి హెల్మెట్ ధరించండి ఇది మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని మోటర్ వెహికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ సూచించారు..గురువారం రవాణా శాఖ కార్యాలయం లో ప్రధాన గేట్ వద్ద కార్యాలయంలోకి వచ్చే మోటర్ వాహనదారులను హెల్మెట్ ధరించకుండా వచ్చిన వారిని చేయవద్దని మనకోసం మన కుటుంబం ఆధారపడి ఉంటుందని మన ప్రాణానికి నష్టం జరిగితే కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడం జరుగుతుందని అన్నారు.. ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ కు సంబంధించిన అన్ని దృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని మోటర్ వెహికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ పేర్కొన్నారు..ఫిబ్రవరి లో జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరించకుండా 45 మంది మృతి చెందారని గుర్తు చేశారు. నిత్యం రోడ్డు ప్రమాదాల ద్వారా అనేక మంది మోటార్ సైకిల్ ప్రయాణికులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని తెలిపారు.. దీనికి ప్రధాన కారణం వారు తలకు హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రాణాలను కోల్పోతున్నారని. రవాణా శాఖ అధికారులు ప్రజలకు రక్షణను దృష్టిలో ఉంచుకొని వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్టీవో కార్యలయం కు వచ్చే వాహన చోదకులు తప్పని సరిగా ఎల్మెట్ ధరించి ఆర్టీవో కార్యాలయం కు రావాలని ఆర్టీవో అధికారులు పిలుపునిచ్చారు..

# ఇసుక రీచ్ ల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు

మహాదేవపూర్, యదార్థవాది, పిబ్రవరి 20: ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా కొనసాగాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ తెలిపారు. గురువారం బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల, పూసుకు పల్లి, ముద్దుల పల్లి లలో ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని, లోడింగ్ తో వెళ్ళు మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్, సోలార్ యూనిట్లు ఏర్పాటు ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. రోజు వారీ ఎంత ఇసుక రవాణా జరుగుతుందనే వివరాలు అడిగి తెలుసుకున్న కార్యదర్శి 8 నుండి 10 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రవాణాను నియంత్రణ చేసేందుకు ఇసుక స్టాక్ ఏర్పాటుకు అలాగే వాహనాలు నిపుదలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, ఇసుక కొరత రాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక కొరత రాకుండా స్టాక్ నిల్వలు పెంచి ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గోదావరి నుండి ఇసుక తీయటానికి యంత్రాలను పెంచాలని ఆయన సూచించారు. ఇసుక రవాణాకు నిర్దేశించిన అదనంగా 3 గంటలు కేటాయిస్తామని నిర్దేశించిన లక్ష్యం మేర ఇసుక రవాణ



చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశించిన స్టాకు ప్రకారం ఇసుక తరలించేందుకు వాహనాలుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టురుకు కమిషన్ చెల్లింపు లు క్రమం తప్పకుండా చెల్లిస్తామని ఇసుక తీయుటకు అదనపు యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఇసుక నిల్వలు పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు కాంటా వేసేందుకు అదనపు వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, ప్రత్యామ్నయంగా ప్రయివేటు వేయింగ్ మిషన్ ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ప్రకారం.క్రమపద్ధతిలో వాహనాలు రీచ్ కు వచ్చే విధముగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటు ద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎం ఐడిసి పిఓ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పెద్దగట్టు జాతర

**-సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా పెద్దగట్టు**

**-ఐదు రోజులపాటు పెద్దగట్టుకు కులమతాలకు అతీతంగా జన జాతర**

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: చివ్వేంల మండలం దురాజ్ పల్లిలో మాఘ మాసంలో ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన పెద్దగట్టు జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి కులమతాలకు అతితంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు.దేవతమూర్తులతో కూడిన దేవరపెట్టే జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం కేసారం నుండి దేవరపెట్టె తరలింపు దీనినే అందనం పెట్టె, అందనపు సౌడమ్మ పెట్టె, లింగమంతుల స్వామి చౌడమ్మ పెట్టె అని పిలుస్తారు. మహబుబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన బైకాని వంశస్థుల ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో తంతు జరిపించారు. ఈ దేవరపెట్టెలో యాదవులు ఆరాదించే 33 దేవతా గణం ఉంటారు. వారు చౌడమ్మ, గంగ, యలమంచమ్మ, ఆకుమంచమ్మ, మాణిక్యమ్మ 5 గురు రాజులు, 5 చెంచులు భూమి నేడు, భూసాని వినాయకుడు, బ్రహ్మ, వారావహతారం లింమంతుల స్వామి అంబారిపై పాపాణాక్షి నాగేంద్రుడు ఉంటారు. మొదటి రోజు దేవరపెట్టే తరలింపు.. పిబ్రవరి 16 ఆదివారం అర్ధరాత్రి కేసారం గ్రామంలో దేవరపెట్టె తరలింపుకు ముందుగా మెంతబోయిన వంశస్థులకు చెందిన దేవరగుడిలో దేవర పెట్టెను అలంకరించారు. వీరు మెంతబోయిన, మున్న, గోర్ల వార్ల సహకారంతో దేవరపెట్టెకు పూజలు నిర్వహించారు.బైకానులు బేరీలు, డప్పు చప్పుళ్లతో కథానానం రూపంలో లింగమంతులు, చౌడమ్మలను ఆరాధిస్తూ మెంతబోయిన గోర్ల వంశీయులతో దీపారాధన చేసి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్యన ఓ లింగా ఓ లింగా నామస్మరణతో పాదయాత్రగా పెద్దగట్టుకు చేరుకొని, సంప్రదాయం ప్రకారం యాదవుల హక్కుదారులైన మున్న, మెంతబోయిన వంశానికి చెందిన ప్రతిమ ఇంటి నుంచి మహిళలు మంద గంపలను మోసుకుంటూ జాతరకు బయలుదేరినారు. వీరు దేవరపెట్టె ఊరేగింపుతో పాటు గంపలను ఎత్తుకొని వచ్చి లింగమంతుల స్వామి చౌడమ్మ దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వీరు పూజలు నిర్వహించిన తర్వాతనే మిగతా కులాలకు చెందిన భక్తులు గంపల ప్రదర్శనలు చేశారు. రెండవరోజు చౌడమ్మ తల్లికి బోనం సమర్పణ.. యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి జాతరలో రెండో రోజు చౌడమ్మ తల్లికి భక్తులు సాంప్రదాయరీతిలో బోనాలను అత్యంత వైభవంతో సమర్పించారు.ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశానుసారం పెద్దగట్టు జాతర నేపథ్యంలో తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛతీస్ ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ లకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో, పూలు పసుపు, కుంకుమతో పూజించిన గంపలతో, డప్పు దరువుల శబ్దాలకు నృత్యలు చేస్తూ , ఓలింగా నామస్మరణాలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. మూడవ రోజు కన్నుల పండుగగా జరిగిన చంద్రపట్నం.. శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది.పసుపు కుంకుమ లతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథ ను, శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా జరిపించారు.

హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటానుందని తాజా సర్వేలు వివరించాయని, బిజెపి కి దేశంలోనే కాకుండా, తెలంగాణ ప్రజల్లో కూడా బలమైన ఆదరణ లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజల ఆదరణతో, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే నలభై ఒక్క శాతం ఓటు షేర్ సాధించే అవకాశం ఉందని ప్రముఖ సర్వే ఏజెన్సీలరిపోర్ట్ విడుదల చేసిందని, ప్రస్తుతం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభంజనం కనబడుతుందని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ ఎమ్మెల్సీ ఎన్నికల హుస్నాబాద్ అసెంబ్లీ ప్రభారీ బోయినిపల్లి ప్రవీణ్ రావు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కోహెడలో ఎమ్మెల్సీ ఎన్నికల గ్రామాల ఇంచార్జి లతో రివ్యూ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోర పరాభవం తప్పదన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉనికినే కోల్పోయిందన్నారు. ప్రస్తుతం ఈ రెండు పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని , అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతూ ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ చేసిన మోసానికి నిరుద్యోగ పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమయ్యారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనలు , విధానాల పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. టీచర్స్, పట్టభద్రులందరూ బిజెపి వైపు చూస్తున్నారని , జరగబోయే ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలు భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జిలు ఖమ్మం వేంకటేశం, పిల్లి నర్సయ్య గౌడ్, రజినీకాంత్ రెడ్డి, గ్రామాల ఇంఛార్జీలు బాపురెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మారెడ్డి, శివకుమార్, వెంకటేష్, సతీష్, సత్యనారాయణ రెడ్డి, శేఖర్, సుధాకర్, సుమన్, హరిదాస్, రాజు, గిరిధర్, సురేష్ నాయక్, శ్రీనివాస్, రాజు, పర్శరాములు, రంజిత్, మారుపాక రాజు, రాజు చారి, అజయ్, రమేష్, సాగర్, అనిల్ రెడ్డి, నగేష్, సాయికుమార్, సురేష్, లక్ష్మారెడ్డి, ఐలయ్య, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, కే. జయరాం, . దుర్గేశం, తదితరులున్నారు.

# ధన రాజకీయాలను ఓడించాలి



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ధన రాజకీయాలను ఓడించాలని, ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉన్న తనను గెలిపించాలని కరీంనగర్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా మెదక్ లో నిర్వహించిన సమావేశం లో అయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ విద్యా వ్యాపారులు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారి వల్ల ఉపాధ్యాయులకు, ప్రభుత్వ విద్యారంగానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రశ్నించారు.కార్పొరేట్ వారిని గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలను మూసివేసే విధానాలకు మద్దతు తెలుపుతారని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తారన్నారు. 35 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చెర్మెన్ గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయ రంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింప చేయడంలో శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. సిపిఎస్ రద్దు గురించి మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతానని సిపిఎస్ సాధించేవరకు నిరంతర పోరాటం చేస్తానని తెలిపారు.. ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని తెలిపారు .ఎస్జిటి టీచర్లకు లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ఖచ్చితంగా వారికి ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్న టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మా రావు మాట్లాడుతూ అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటారని సమస్యల పట్ల పోరాటం చేస్తారని, వాటిని సాధించుకునే క్రమంలో ఉపాధ్యాయుల పక్షపాతిగా వ్యవహరిస్తారన్నారు.ఈ సమావేశంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి పూర్వ జిల్లా అధ్యక్షులు జే. రామ్ చంద్రం, ముత్యాలు, టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు టిపిటిఎఫ్ సీనియర్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, రాష్ట్ర కౌన్సిలర్ నజీరోద్దీన్, రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ మెదక్ మండల అధ్యక్షుడు పిండి నాగ రాజు, ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భాగంగా తాత్కాలికంగా మూసివేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. పరిశ్రమల శాఖ నుండి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి అనుమతులు, రెవెన్యూ శాఖ నుండి ల్యాండ్ కన్వర్జేషన్ అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి అనుమతులు, మున్సిపల్ శాఖ అనుమతులు మొదలగు లేనందున తాత్కాలికంగా కరీంనగర్ డెయిరీని తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందని, వేములవాడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ చేయగా, వాటిని తీసుకోవడానికి నిరాకరించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లా లోని పాడి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా విజయ డెయిరీ ఆధ్వర్యంలో అధిక ధరకు పాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. పాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8341031867, 9121160538, 9398684240 సెల్ నెంబర్ లలో సంప్రదించాలని కలెక్టర్ పత్రిక ప్రకటనలో సూచించారు.

అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలోనీ పలు విభాగాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులు రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించారు. 100శాతం ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకార్ రెడ్డి, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

"మహాత్మా గాంధీ ఎన్ఆర్ ఇజిఎస్ అమలు అవకాశాలు, సవాళ్లు" అనే అంశంపై రెండు రోజుల సెమినార్ నిర్వహిస్తున్నారు. జీవనోపాధి, వాతావరణ స్థితిస్థాపకత, డిజిటల్ గవర్నెన్స్, స్కిల్ డెవలప్మెంట్, జెండర్ ఈక్విటీ ఎస్డిజి (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్) సహా ఆరు ఇతివృత్తాలపై దేశవ్యాప్తంగా ఉన్న పండితులు అభ్యాసకులు పత్రాలను సమర్పించారు. ఐఎఫ్పిఆర్ఐకి చెందిన సీనియర్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ సుధా నారాయణన్ కీలకోపన్యాసం చేశారు. మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎస్ గతం, వర్తమానం, భవిష్యత్తు గురించి ఆమె నొక్కి చెప్పారు. ఎన్ఐఆర్డి, పిఆర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర ఎస్. గవాలి ప్రారంభోపన్యాసం చేశారు. డాక్టర్ సి. ధీరజ ప్రతినిధులను స్వాగతించారు మరియు సెమినార్ యొక్క రోడ్మ్యాప్ను రూపొందించారు. ప్రారంభ సమావేశంలో నైరూప్య పుస్తకాన్ని కూడా విడుదల చేశారు. సెంటర్ ఫర్ వేజ్ ఎంప్లాయిమెంట్ అండ్ లైవ్లీహుడ్స్ (సిడబ్ల్యుఇఎల్) ఎన్ఐఆర్డి, పిఆర్ కు చెందిన డాక్టర్ సోనాల్ మొబర్ రాయ్, డాక్టర్ సి. ధీరజ మరియు డాక్టర్ దిగంబర్ ఎ. చిమాంకర్ ఈ సదస్సును సమన్వయం చేస్తున్నారు.

## 100 శాతం ఇంటి పన్ను వసులు చెయాలి



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: మేడిపల్లి మండలం ప్రజ పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.. ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 శాతం ఇంటి పన్ను కచ్చితంగా వసూలు చేయాలని అన్నారు. గురువారం మేడిపల్లి మండలం లోని ఆయా గ్రామాల వారీగా ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు. మార్చ్ 8 వరకు ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బోర్ వెల్స్ చేతి పంపు లు 3 హెచ్పి మోటార్స్ సింగల్ ఫేస్ మోటార్స్ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మేడిపల్లి భీమారం రెండు మండలాలు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకువలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నర్సరీలు కంపోస్ట్ యార్డ్ వాటర్ ప్లాంటేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుండి ప్రతి గ్రామంలో ట్రాక్టర్లుతో చెత్తను సేకరణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, డిపిఓ మధన్ మోహన్, ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సిద్ధిపేట, యదార్థవాది ప్రతినిధి, 20: సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో, రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి రూ. 12,500/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## 23న స్టీల్ ప్లాంట్ పై రౌండ్ టేబుల్ సమావేశం



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పక్షాలుతో రాష్ట్ర స్థాయి రౌండలోటేబుల్ సమావేశం ఈ నెల 23న ఆదివారం బాలోత్సవ భవన్ లో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈమేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ఛీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస్ రావు, సిపిఐ(యంయల్) రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి ఝాన్సీ, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి దివాకర్, లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగ్రావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, ఆమ్ ఆద్మీ, యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, యంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి యం. వెంకటరెడ్డి తదితర రాష్ట్ర నాయకులకు ఆహ్వానపత్రాలు అందించటం జరిగింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పెద్ద ఎత్తున విశాల ఐక్య ఉద్యమం నిర్మాణం చేయటానికి సన్నాహక సమావేశంగా రాష్ట్ర స్థాయిలో రౌండ్ సమావేశం నిర్వహించటం జరుగుతుంది. రాజకీయపార్టీలతో పాటు ప్రజాసంఘాలు, రైతు సంఘాల, జర్నలిస్ట్ యూనియన్ లు, ఫీల్మ్ ఛాంబర్, వ్యాపార, వాణిజ్య సంఘాలు, ఏపిఎన్జీఓ అసోసియేషన్ నాయకులు, మేధావులులకు కూడా ఆహ్వానాలు అందించటం జరిగింది. స్టీల్ ప్లాంట్ ని కేంద్ర ప్రభుత్వ సంస్థ సెయిల్ విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని, పైవేటీకరించవద్దనే డిమాండ్ లతో రౌండ్ టేబుల్ సమావేశం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆహ్వాన్వపత్రాల అందజేత కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర డీప్యూటీ కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య, సిఐటియు రాష్ట్ర కోశాధికారి మూర్తి, ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. రామకృష్ణ, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## ఎల్ఐసి లో అతిపెద్ద ఉద్యోగ సంస్థ ఏఐఈఏకు గుర్తించాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: భారతదేశ వ్యాప్తంగా నిరుద్యోగ సంస్థ విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో ఎల్ఐసి లో 3 మరియు 4 తరగతి ఉద్యోగులు 1997లో 57,441 ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య ప్రస్తుతం 42,632 కు పడిపోయిందని సూర్యాపేట ఐ సి ఈ యూ అధ్యక్షులు ఎల్ మోహన్ సింగ్ అన్నారు. గురువారం భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి లో అతిపెద్ద ఉద్యోగ సంస్థ అయిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఎల్ఐసి బ్రాంచ్ ప్రాంగణంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మధ్యాహ్నం భోజన సమయానికి ముందు ఒక గంట సమ్మె చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు సంవత్సరాలలో 15 వేలకు పైగా ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని అన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ప్రగతికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని, అటువంటి ప్రభుత్వ రంగ సంస్థను నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం విడనాడాలని తెలిపారు. సమ్మె ప్రధాన డిమాండ్లు అయిన 3, 4వ తరగతి ఉద్యోగుల నియామకాలను వెంటనే చేపట్టాలని, అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థ విధానాలకు అనుగుణంగా ఎల్ఐసి లో అతిపెద్ద ఉద్యోగ సంస్థ ఏఐఈఏకు గుర్తింపు నివ్వాలని, 1996లో నోటిఫికేషన్ ద్వారా నియామకం అయిన వారందరికీ పాత పెన్షన్ స్కీం వర్తింపజేయాలని ఎంవో-జీవో 57 అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శంకర్, చాంధపాషా, దామెర్ల ఎల్లేష్ కుమార్, శివకుమార్ రవీందర్, నరేష్, సంజీవయ్య, సువర్ణ, అరుణ, కార్యవర్గ సభ్యులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాలలో భద్రతకు అధిక ప్రాధాన్యత




సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: బాలికల వసతి గృహాలలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారుల ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో బాలికల డార్మెటరీ, వంటగది స్టోర్ రూమ్ లను పరిశీలించారు. అలాగే మెనూ ప్రకారం అల్పాహారం వండేందుకు అవసరమైన వంట పాత్రల కొరత ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్ని ఎస్సీ హాస్టల్లలో పరిశీలించి వాటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా ఇంచార్జి ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి హామీద్ ను ఆదేశించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం తో పాటు స్నాక్స్ కచ్చితంగా అందించాలని అన్నారు. బాత్రూంలకు సరిగా డోర్స్ లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాధవి పై ఆగ్రహం వ్యక్తం చేసి బాలికల హాస్టల్లలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే కొత్త డోర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంట పొలాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 20: సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. గురువారం జిల్లా పాలన అధికారి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ గ్రామ పరిసరాలలోని దడు వాయి నరసింహులు రైతు సాగు చేసిన పంట పొలాలను తానే స్వయంగా గట్లపై నడుచుకుంటూ పరిశీలించారు. ఏ పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటల సంరక్షణకు తీసుకుంటున్న రక్షణ చర్యలను రైతులు ఆయనకు వివరించారు. రైతులతో కూర్చొని పంట దిగుబడి, వ్యవసాయ వివరాలను, సమస్యల గురించి కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి కష్ట సుఖలపై ఆరా తీశారు. సాగు నీటి వసతి ఎలా ఉంది.? విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా.? గ్రామాలలో తాగునీటి సరఫరా సరిగ్గా జరుగుతుందా.? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దడువాయి నరసింహులు వ్యవసాయ రైతు రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేయడం జరిగిందని ఆ పంటను పరిశీలించడం జరిగిందని ముఖ్యంగా జిల్లాలో వరి పంటకు పురుగు సోకి నష్టం వాటిల్లే అవకాశం ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వరి పంటనుపరిశీలించగా.సస్యరక్షణ చర్యలపై ఆరా తీయడం జరిగిందని వ్యవసాయ అధికారులు నిత్యం రైతుల మద్య ఉంటూ తగు సూచనలిస్తూ పురుగు మందులు పిచికారి చేసి పురుగు నివారణకు చేపట్టే చర్యలు పరిస్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరతలేదని, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పంట పొలాలను సందర్శించి సస్యరక్షణ చర్యలు అధిక దిగుబడును సాధించే విధానాలపై రైతులుకు అవగాహన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి ఓటర్ స్లిప్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 20: ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హావేలి ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక కలెక్టర్ ను కలవడం జరిగింది. హావేలీ ఘన్పూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ఔరంగాబాద్ లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428 లో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్ ను సంబంధిత తాసిల్దార్ ద్వారా తీసుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్లను ఆదేశించారు. షె డ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని , సూచించారు . ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు ఉపద్యాయులు , తమ ఓటు హక్కును ఈనెల 27వ తారీఖున తమ తమ పోలింగ్ కేంద్రాలలో వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సమావేశంలో హావేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య పథకాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు, స్థానిక సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ ఆఫ్ టైమ్ స్కేల్ వర్తించదని, ప్రభుత్వ శాఖలలో మంజూరైన ఖాళీ పోస్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు మాత్రమే దీనికి అర్హులని తెలిపే జీవో నెం.2ను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 6వ తేదీన విడుదల చేసింది. ఈ జీవో రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుకు విరుద్ధమైనది. కృత్రిమ ప్రాతిపదికలు సృష్టించి, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా ఉండడమే ఈ జీవో ఉద్దేశం. 2014లో ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహిం చిన నిరంతర పోరాటాల ఫలితంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని నిర్ణయం తీసుకు న్నారు.అయితే, గత ప్రభుత్వం జారీ చేసినజీవో 5ద్వారా ఆ హక్కుల ను కాలరాశారు. ఇప్పుడు మళ్ళీ అదే విధానాన్ని కొనసా గిస్తూ జీవో 2 తీసుకురావడం ద్వారా అన్యాయం జరుగుతోంది. నిత్యావసర ధరలు భారీగా పెరిగిన ఈ పరిస్థితుల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే, ఎ.పి లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సరైన వేతన నిబంధనలు లేకపోవడం బాధాకరం. గతంలో ప్రైవేట్ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల భారీ అవినీతి, ఉద్యోగుల నుండి భారీ వసూళ్ళు, ఇ.పి.ఎఫ్–ఇ.ఎస్.ఐ చెల్లింపుల గోల్‌మాల్ వంటి సమస్యలతో ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి అరాచకాలతో విసుగెత్తిన కార్మికులు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలని అనేక పోరా టాలు నిర్వహించారు. ఈ కారణంగా గత ప్రభుత్వమే ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌ను ఏర్పరచి, ఉద్యోగులకు కొంత భద్రత, సక్రమంగా పెరుగుతుంది. ఏ.పి ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలంటే ప్రభుత్వమే నేరుగా నియామకాలు చేపట్టాలి. ఎన్నికల మేనిఫెస్టోలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి వాగ్దానం చేసి, ఏడు నెలలు గడుస్తున్నా ఎలాంటి ప్రయోజకరమైన చర్యలు కనిపించడం లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించేలా సంక్షేమ పథకాలను అమలు చేయాలి. ఆరోగ్య భద్రత, పిల్లల విద్యా సహాయం, ఇంటి అద్దె భృతి, రేషన్ సబ్సిడీలు వంటి పథకాలను ప్రత్యేకంగా అమలు చేయాలి. ఉద్యోగుల వేతనాలను పెంచే చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వికలాంగుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, వృద్ధాప్య పెన్షన్ తొలగించింది. వీటిని పునరుద్ధరించి ఔట్‌సోర్సింగ్ ద్యోగులకు తోడ్పాటు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ప్రభుత్వం ఆదర్శ యజమానిగా వ్యవహరించి, ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలి. రాష్ట్రంలోని మూడు లక్షల మందికిపైగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తగిన భద్రత, సురక్షిత వేతనం అందించాలి. ప్రభుత్వం తక్షణమే జీవో 2ను సవరించి, ఉద్యోగులకు మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలి. రాజ్యాంగం కల్పించిన సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కోసం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఐక్యంగా ఉద్యమించాలి. ఆధునిక బానిస విముక్తి కోసం పోరాడాలి.

ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ హత్యపై సీబీసీఐడీ ఎంక్వైరీ వేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ అవినీతిపై పోరాడుతున్నందుకే లింగమూర్తిని హత్య చేసారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన అనుచరులే రాజలింగమూర్తిని చంపారని మృతుడి భార్య, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా నడిరోడ్డు మీద తన భర్తను హత్య చేయించారన్న రాజలింగమూర్తి భార్య సరళ ఆరోపించారు. అన్ని ఆపేస్తే పది లక్షల రూపాయలు ఇస్తామని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారని తెలిపారు. మేడిగడ్డ కేసు గెలుస్తామని అక్కస్సుతో తన భర్తను దారుణంగా హత్య చేయించారని అన్నారు. కొత్త హరిబాబు రేణిగుంట్ల సంజీవ్ బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపించారు. ఇప్పటికే భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు రాజలింగమూర్తి బంధువులు చేరుకున్నారు. కాగా... బైక్‌పై వెళ్తున్న రాజలింగమూర్తిని ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హత్య చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై లింగమూర్తి కేసు వేశారు. ఆ ఫిర్యాదుతో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఐదుగురిపై కేసు నమోదు అయ్యింది. దీంతో పాటు భూపాలపల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై రాజలింగమూర్తి కేసు వేశారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: సాగు చేస్తున్న రైతు తీవ్ర మనస్థాపంతో ఉన్నాడు. ఏ పంట కూడా గిట్టుబాటుగాని పరిస్థితిలో వ్యవసాయం ఉన్నది. అడవులను ఆక్రమించడం వలన, పులులు, వైరస్‌లు జనం మధ్యకు వస్తున్నాయి. అన్ని పంటలకూ వైరస్ జబ్బులు, తెగుళ్లు ఎక్కువైపోయాయి. పురుగు మందులు పనిచేయటం లేదు. మరింత ఖరీదైన పురుగు మందుల ప్రయోగించటం తప్పడం లేదు. మందుల కంపెనీల కోసం, కార్పొరేట్ కంపెనీల కోసం, దళారీల లాభాల కోసం, ప్రభుత్వానికి జీఎస్టీ ద్వారా పన్నులు కట్టడం కోసం భారీగా పెట్టుబడులు పెట్టి రైతు వ్యవసాయం చేయవలసి వస్తున్నది. పడిపోతున్న పంటల ధరలు: మిర్చి ధరలు, పొగాకు ధరలు, ధాన్యం ధర, శనగల రేట్లు గణనీయంగా తగ్గిపోయాయి. ఎకరానికి లక్షన్నర నుండి రెండు లక్షల వరకు పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎకరానికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు రైతు నష్టాలను చవిచూస్తున్నాడు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాలలో మిర్చి సాగు చేశారు. గత ఏడాది పండిన మిర్చి పంట అమ్ముడు పోగా మిగిలిన 15 లక్షల బస్తాలు కోల్డ్ స్టోరేజీలలో నిల్వ వున్నాయి. ఈ సంవత్సరం పంట చేతికి రాగానే, కొత్త పంటల ధరల పతనం ప్రారంభమైంది. గత సంవత్సరం క్వింటాల్ మిర్చి రూ.20 వేల వరకు పలికిన ధర ఈ ఏడాది రూ.8 నుండి రూ.13 వేల లోపలనే ఉన్నది. ధరలు సగానికి పైగా పడిపోయాయి. పంటను అమ్ముకోలేక కోల్డ్ స్టోరేజీ గిడ్డంగులలో దాచుకునే స్థోమత లేక, పెట్టుబడికి వడ్డీలు కట్టలేక రైతులు తీవ్రమైన దిగులుతో మనోవ్యధకు గురవుతున్నారు. ప్రభుత్వం మేలుకొని మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మార్కెట్లో జోక్యం చేసుకొని మిర్చి పంటను కొని రైతులకు ఆసరా ఇవ్వాలి. శనగ పంట: శనగ ధరలు దారుణంగా పడిపోయాయి. గత సంవత్సరం తెల్ల శనగ పదివేల రూపాయలకు పైగానే వున్నది. పదివేలపై మార్కెట్ ఎక్కువ కాలం నిలబడకపోవడం వలన ఎక్కువ మంది రైతులు ఆ ధరకు అమ్ముకోలేకపోయారు. పదివేల రూపాయల ఆశను రైతులకు చూపించారు. ఈరోజున తెల్లశనగ ధర రూ.6500కు మించలేదు. రూ.7200కు కొన్న ఎర్రశనగ ఈరోజున రూ.5600కి కొంటున్నారు. ఈ మార్కెట్ మాయాజాలం వలన ఎందరో రైతులు బలవుతున్నారు. శనగ విత్తనాలను రూ.9 వేలకు ఆర్.బి.కె ల ద్వారా రైతులకు ఇచ్చారు. కనీసం రూ.9 వేల రేటుకు కొనుగోలు చేయాలికదా? పొగాకు పంట: గత సంవత్సరం పొగాకు పంట ధరలు బాగా ఉండటంతో రైతులు విస్తారంగా బర్లీ పొగాకును సాగు చేశారు. సాగు ఖర్చులు పెరిగినా కూడా కొంచెం మిగులుతుందనే ఆశతో పొగాకు పంటను ఎక్కువమంది రైతులు సాగు చేశారు. పొలం లేని రైతులు కూడా రూ.30-40 వేలకు పైగా కౌలు చెల్లించి పొగాకును సాగు చేశారు. ప్రస్తుతం బర్లీ పొగాకును చురుకుగా కొనటం లేదు. గత సంవత్సరం మొదటి విరుపు అడుగు ఆకు కొట్టిన తర్వాత అమ్మితే రూ.8-10 వేలకు కొన్నారు. అలాంటిది ఈ సంవత్సరం పొగాకును రూ.4-5 వేలకు కొంటున్నారు. రెండో వలుపు, మూడో వలుపు పొగాకును గత సంవత్సరం రూ.15,000-రూ.18,000కి కొన్నారు. ఈ సంవత్సరం పది వేల రూపాయలకైనా కొంటారా లేదా అనే సందిగ్ధంలో రైతు ఉన్నాడు. పొగాకు ధరలు ఇంకా పడిపోతాయంటున్నారు. సిగరెట్, బీడీ ధరలు తగ్గలేదు. కంపెనీల లాభాలు తగ్గలేదు. కంపెనీల షేర్ల ధరలు పెరుగుతూనే వున్నాయి. రైతులు పండించిన పంటలకు ధరలు తగ్గిపోవడంతో పెట్టిన ఖర్చులు కూడా రానప్పుడు రైతు మాయమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి పొగాకు ధర పడిపోకుండా చూడాలి. ఎఫ్.సి.వి వర్జీనియా పొగాకు ధరలను, విస్తీర్ణాన్ని పొగాకు బోర్డు నియంత్రిస్తున్నది. అదేవిధంగా పొగాకు బోర్డు జోక్యం చేసుకొని బర్లీ పొగాకు పంట ధర పడిపోకుండా పొగాకు బోర్డు చూడాలి. కంపెనీలతో సరైన ధరకు కొనిపించాలి. రైతులకు సరైన ధర వచ్చేలా చేయాలి. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి ఆ ధరకు కొంటే రైతులకు మేలు జరుగుతుంది. అందుకోసం రైతులు ఉద్యమించాలి. సరైన ధరలను సాధించాలి.

# రామయ్య చెంత భక్తుల చింత..



**భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న అర్చకులు..**
**పిండ ప్రధానాల పూజలకు వేలకు వేలు వసూలు..**
**పూజార్ల చేతివాటం..**
**అమ్మ ఈఓ ఇటువైపు చూడండి..**
**పూజార్ల ఆగడాలను అరికట్టండి..**
**సామాజిక కార్యకర్త కర్నె రవి**

భద్రాద్రి/కొత్తగూడెం. యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: భద్రాచలం దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి రామయ్య సన్నిధిలో భక్తులు నిలువుదోపి డీకి గురవుతున్నారని,సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...భద్రాద్రి రామయ్యను చెంతకు వచ్చి పవిత్ర గోదావరి నదిలో పిండ ప్రధానాలు వదిలితేచనిపోయిన వారికి ముక్తి లభిస్తుందని, హిందువుల నమ్మకమని, ఆ నమ్మకాన్ని పూజారులు తమ చేతివాటంగా మాలుసుకొని పిండ ప్రధానాల పూజలకు వచ్చే భక్తుల వద్ద పూజల పేరుతో వేలకు వేలు వసూలు చేస్తూ పూజారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని, రవి విమర్శించారు. మొక్కులు తీర్చకుంటే ఏ కీడు శంకిస్తుందోననే సందేహంతో దేవుడి వద్దకు వచ్చి పూజారులతో గొడవ పడొద్దనే సంయమనం పాటిస్తూ భక్తులు వేలకు వేలు పూజారుల ఇచ్చి పూజలు జరిపించుకుంటున్నారని, దీనిపై ఆలయ అధికారులు కనీసం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కొందరు పూజారుల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని భక్తులు వాపోతున్నారని రవి ఆవేదన వ్యక్తం చేశారు . పిండ ప్రధానలను ఆసరాగా చేసుకొని కొంతమంది అధికారులు, కొంత మంది పిండాలు పెట్టె పూజారులు కలిసి ఒక సంఘం తయారై ఒక వ్యక్తికీ పిండ ప్రదానం చేయడానికి ఐదు వేల రూపాయలు నుంచి, ఇరవై వేల రూపాయలు, అస్తికలు గోదావరి కలపాలంటే మరో ఫీజు వసూలు చేస్తున్నారని,ఇది ఏమిటని ప్రశ్నిస్తే పైన ఉన్న అధికారులు అందరూ దినిలో వాటాదారులై అంటున్నారని,ఇదేమీ అని అడిగితే.. భక్తులపైనే అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని,ఇదే అదునుగా కొందరు పూజారులు తమ ఇష్టారీతిగా భక్తుల వద్ద వేలకు వేలు గుంజుతు ఇస్టారీతిన వ్యవహరిస్తున్నారని,అడిగినంత డబ్బు ఇవ్వకుంటే పూజలను చేసేందుకు పూజారులు నిరాకరిస్తున్నారన్నారు . భక్తులతో కటువుగా వ్యవహరిస్తూ డబ్బులువ్వాలని డిమాండ్ చేస్తున్నారని, అడిగినంత ఇవ్వని వారిని వారికి పూజలు చేయకుండా ఆ ప్రాంతం నుండి వెళ్లగొట్టేంత పని చేస్తున్నారని రవి ఆరోపించారు. భద్రాద్రి రామాలయం సమీపంలో ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఆలయ ఈవో తనకేమి పట్టినట్టు వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి భక్తులపై అధికారుల పెత్తనాన్ని నిలువరించాలని,ప్రశాంతంగా భక్తులు పూజలు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని,పూజారుల ఆగడాలకు కళ్లెం వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కి, దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చెయ్యనున్నట్లు కర్నె రవి పేర్కొన్నారు.

# ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం

**ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు ఆదేశం**
**టిబి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్**

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున చర్యలు తీసుకున్నారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి. ఇదిలావుంటే జిల్లాలో క్షయను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కలిసికట్టుగా అడుగేయాల్సిన అవసరముందని.. ఈ దిశగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఈపీ కింద చేపడుతున్న టీబీ నియంత్రణ కార్యక్రమాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, ఉచిత మందుల పంపిణీ, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో టీబీ నిర్మూలన కూడా ప్రధానమైందని, ముఖ్యంగా వల్నరబుల్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 2018లో ఏర్పడిన జిల్లాస్థాయి టీబీ ఫోరం కమిటీ ఏడాదికి రెండుసార్లు సమావేశమవుతోందని.. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 టీబీ యూనిట్ల ద్వారా ఎన్‌టీఈపీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయను తొలిదశలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందని, ఈ నేపథ్యంలో స్క్రీనింగ్‌కు చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ ఛాంపియన్ల సహకారంతోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోగికి చికిత్స సమయంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతినెలా రూ. వెయ్యి డీబీటీ ద్వారా అందించడం జరుగుతోందని.. ఇలాంటి ప్రభుత్వ మద్దతుతో పాటు మిగిలిన వారుకూడా నిక్షయ్ మిత్రలుగా ముందుకొచ్చి రోగులకు పోషకాహార బాస్కెట్లు అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయన్నారు. ప్రైవేటు ప్రాక్టీషనర్లు, ల్యాబ్స్, కెమిస్ట్లు తదితరులు టీబీ కేసులపై ప్రభుత్వానికి సమాచారమిచ్చేలా పటిష్ట పర్యవేక్షణ అవసరమన్నారు. నియంత్రణలో వినూత్న చర్యలు చేపట్టే దిశగా స్థానిక సంస్థలను ప్రోత్సహించేందుకు టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమాన్ని కూడా అమలుచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా గుణదలకు చెందిన ఓ టీబీ ఛాంపియన్ వ్యాధిని జయించిన ఉదంతాన్ని వివరించారు.

## ఉద్యోగ అవకాశాలు పొందాలంటే నరేందర్ రెడ్డికే ఓటేయండి



పెగడపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు పెగడపల్లి మండలంలోని నంచర్ల, వెంగలాయిపేట గ్రామాలలో పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విధ్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంటాల అంజయ్య, చెట్ల కిషన్, లింగాల తిరుపతి, బుర్ర అనిల్ గౌడ్, రమేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం లో బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల ప్రచారం



రామడుగు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: రామడుగు మండలం రుద్రారం గ్రామంలో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన చిన్న మైల్ అంజిరెడ్డి ములుక కొమురయ్యల విజయానికి బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల శక్తి కేంద్రం ఇన్చార్జి మాజీ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్ పిలుపునిచ్చారు. రుద్రారం గ్రామ బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు కోటగిరి ప్రశాంత్ చారి ఓరుగంటి మహేష్ సూచన మేరకు ఎమ్మెల్సీ బూత్ ఇన్చార్జి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కూటమి సభ్యులతో సమావేశం నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు చిన్న మైల్ అంజిరెడ్డి ములుక కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కట్ట పురుషోత్తం చారి ఓరుగంటి వీరయ్య కోటగిరి రవీంద్ర చారి నరేష్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: రెండు దశాబ్ధాలుగా తెలంగాణలో రాజకీయాలను శాసించిన పార్టీ బీఆర్ఎస్. ఆ పార్టీ అధినేత కేసీఆర్. గత ఎన్నికల ఫలితాల నుంచి మౌన వ్రతంలో ఉన్నారు కేసీఆర్. ఫిబ్రవరి, మార్చి నెలలో పెద్ద ఎత్తన కార్యక్రమాలు, బహిరంగ సభలతో కేసీఆర్ తన పాత రాజకీయాలను గుర్తు చేస్తారని గులాబీ నేతలు చెబుతున్నారు. అయితే సాధారణ ఎన్నికల తర్వాత తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గం, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఎన్నికైన ఎమ్మెల్సీల పదవీ కాలం ఈ ఏడాది మార్చి 29తో ముగియనుంది. ఈ మూడు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరగనున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. నల్గొండ-ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నరోత్తం రెడ్డి, కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మల్కా కొమరయ్య, పట్టభద్రుల నియోజకవర్గానికి సి. అంజిరెడ్డిని బీజేపీ నిలబెట్టింది. కాంగ్రెస్ నుంచి కరీంనగర్-మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి. నరేందర్ రెడ్డిని నిలబెట్టింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎవర్నీ కాంగ్రెస్ బలపరచలేదు. బీఆర్ఎస్ మాత్రం మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో రెండు జాతీయ పార్టీల నాయకులు- కార్యకర్తలు కోలహాలంగా ప్రచారం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటిస్తే ఓడిపోతామన్న భయంతో ప్రకటించ లేదా లేక ఇప్పుడు ఓడిపోతే ఆ ఓటమి ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందన్న అనే ఆలోచన అనే చర్చ జరుగుతోంది. అయితే రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ మాత్రం పోటీ చేయకపోవడం పట్ల గులాబీ పార్టీని ఎద్దేవా చేస్తున్నాయి. దీంతో గులాబీ కార్యకర్తలు డీలా పడుతున్నారు. మొదటి కారణం - ఓటర్లైన నిరుద్యోగులు - పట్టభద్రుల నియోజకవర్గంలో కీలమైన ఓటర్లు నిరుద్యోగులు. చదువుకుని నిరుద్యోగంతో ఉన్న వారు ఇంకా తమపై కోపంతో ఉన్నారా అన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో తాము నిరుద్యోగుల విషయంలో ఏం చేయలేదన్న ఆలోచనతో తమకు వారు ఓటు వేయలేదన్న విశ్లేషణలో కారు పార్టీ ఉంది. ఇప్పటికిప్పుడే వారికి తమపై కోపం పోయే అవకాశం లేదని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ అభ్యర్థిని ప్రకటించి ఓడిపోతే ఆ ప్రభావం పార్టీపై మరోసారి పడే అవకాశం ఉంటుంది. దీన్ని కాంగ్రెస్, బీజేపీ ఉపయోగించుకొని బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారన్న ప్రచారం చేసే అవకాశం ఉంది. అలాంటి ఛాన్స్ రెండు పార్టీలకు ఇచ్చినట్లు పాధ్యాయ అభ్యర్థికి మద్ధతు ప్రకటించకపోవడం మేలన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినాయకుడు కేసీఆర్ ఉన్నట్లు పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. మూడో కారణం - ఈ ఎన్నికల్లో పాల్గొనే ఓటర్ల సంఖ్య- ఈ ఎన్నికల్లో కేవలం పట్టభద్రులు, ఉపాధ్యాయులు మాత్రమే పాల్గొంటారు. వీరి ఎన్నిక ప్రభావం పరిమితం. గెలిచినా, ఓడినా అది ప్రజాభిప్రాయంగా స్వీకరించలేని పరిస్థితి రాజకీయ పార్టీలది. సాధారణ ఎన్నికల్లోను, స్థానిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొంటారు. ఆ అభిప్రాయమే ప్రజాభిప్రాయంగా కేసీఆర్ భావిస్తున్నారని, గ్రౌండ్ లెవల్‌లో ప్రభుత్వంపై ప్రజలు ఏ ఆలోచనతో ఉన్నారో స్పష్టంగా తెలిసేది స్థానిక సంస్థల ఎన్నికల్లోనే. ఆ దిశగా క్యాడర్ ముందుకు సాగాలని అంతర్గతంగా సూచించినట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. మూడు కారణాల వల్లే ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని తెలుస్తోంది. అయితే పార్టీలో ఆశావాహుల్లోను, క్యాడర్‌లోను కొంత నిస్తేజం అలుముకుంది. పార్టీలో రాజకీయంగా ఎదిగే అవకాశం కోల్పోతున్నామని ఎన్నికల్లో నిలబడాలన్న కోరికతో ఉన్న నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 25 ఏళ్ల పాటు పలు ఎన్నికల్లో పాల్గొని, పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడుఈ ఎన్నికల్లో ఓటమి భయంతో ఉండటం ఏంటని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ క్యాడర్ జోష్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే, తాము రోడ్లపైకి వచ్చి ఓ గులాబీ జెండా పట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని క్యాడర్ నిరాశ వ్యక్తం చేస్తోంది. కారణాలు ఏవైనా, వ్యూహం ఏదైనా రాజకీయ పార్టీ పరీక్ష ఎదుర్కోనేది ఎన్నికల్లోనే. అలాంటి ఎన్నికలకు దూరంగా ఉండటం మాత్రం ఆసక్తికరం.

# ప్రపంచ సుందరి పోటీలపై వివాదం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: గతంలో కూడా భారత్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరిగాయ్. 1996, 2024లో ముంబై వేదికగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. ఇప్పుడు మూడోసారి మిస్‌వరల్డ్ పోటీలకు ఆతిథ్యమిస్తోంది భారత్. అయితే, ఈసారి దుబాయ్‌తో పోటీపడి మరీ అవకాశం దక్కించుకుంది తెలంగాణ. తెలంగాణ వేదికగా 72వ మిస్‌వరల్డ్ పోటీలను నిర్వహించనుండటం చాలా ఆనందంగా ఉందన్నారు తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా ఉన్న గుర్తింపు.. చారిత్రక, ప్రత్యేక గ్రామీణ నేపథ్యంతోనే హైదరాబాద్‌కి ఈ అవకాశం దక్కిందన్నారు8 నుంచి 9 ఈవెంట్స్‌గా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తారు. తెలంగాణ పర్యాటకశాఖతో కలిసి ప్రపంచ సుందరి పోటీలను నిర్వహిస్తోంది మిస్‌వరల్డ్ సంస్థ. ఈ పోటీల కోసం 10 వేదికలను పరిశీలిస్తున్నారు. ప్రారంభ ముగింపు వేడుకలు, గ్రాండ్ ఫినాలేను హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. అయితే, మిగతా ఈవెంట్స్ కోసం రామప్ప, యాదాద్రి, లక్నవరం, అనంతగిరి వంటి ప్రాంతాలు ఉండటం వివాదాస్పదమవుతోంది. ఆధ్యాత్మిక కేంద్రాల్లో అందాల పోటీలను ఎలా నిర్వహిస్తారంటోంది వీహెచ్‌పీ. బికినీలతో అందాలు ఆరబోసే విదేశీ విష సంస్కృతి తమకొద్దు అంటున్నారు ఎఊఖ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్. రామప్ప, యాదాద్రి, అనంతగిరి లాంటి ఆధ్యాత్మిక కేంద్రాల్లో ఇలాంటి వికృత పోటీలకు అనుమతి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలకు ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం రద్దు చేయాలని.. లేదంటే అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఎఊఖ జాతీయ అధికార ప్రతినిధి శశిధర్‌కేవలం, ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించడమే కాదు.. తెలంగాణలో పర్యాటకాన్ని ఎంకరేజ్ చేయడం, పేదరిక నిర్మూలన కోసం కూడా పనిచేయనుంది మిస్‌వరల్డ్ సంస్థ. ఎంతో శ్రమించి ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణకు తీసుకొస్తున్నట్టు చెప్పింది ఆ సంస్థ.

జయశంకర్/భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: జిల్లాలోని రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిర మ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అంచనా వేశారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకంద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమేలక్ష్యమని తెలిపారు.పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డిఆర్డీఓనరేష్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వ రావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదు బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: స్థానిక గంగానగర్ రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలోరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, టిప్పర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బడికిల రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు గోదావరిఖని గంగానగర్ శివారులోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ హయాంలో లారీ ఓనర్స్ కుటుంబాలు ఉపాధి లేక రోడ్డున పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలిచిన తర్వాత లారీ ఓనర్స్ కుటుంబాలు మెరుగుపడ్డాయని అన్నారు. తమ ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సామాన్యులకు అందుబాటులో బూడిద, ఇసుక రవాణా జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి అక్రమ వసూళ్లకు తావు లేకుండా రవాణా జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గ్రీన్ టాక్స్, ఫిట్ నెస్ ఖర్చులతో లారీ ఓనర్స్ ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రస్తుతం స్థానికంగా ఉన్న పరిశ్రమలు ఎన్టీపీసీ, సింగరేణి, ఎరువుల కర్మాగారంలో తమ లారీలను రవాణా కోసం వినియోగిస్తున్నామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సహకరించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులకు తెలివి లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మామిడాల చంద్రయ్య ఇసంపల్లి రవి అము సత్తయ్య కరీం సతీష్ సుభాని తానేని రమేష్ పారుపల్లి తిరుపతి యారా అనిల్ కుమార్ మేకల రాజేందర్ మగాడి సాగర్ సిరాజ్ తదితరులు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డి.ఆర్.ఓ. మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎన్నికలు నిర్వహించుటకు సమాయత్తం కావాలని, ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణ లో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని, మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. మాస్టర్ ట్రైనర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవిలు పోలింగ్ నిర్వహణపై, బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించి, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేసి, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు కనపడే విధంగా పేపర్ అతికించాలని సూచించారు. పోలింగ్ కు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి చెక్ లిస్ట్ ప్రకారం ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని పోలింగ్ సామాగ్రి తీసుకొని వెళ్ళాలని సూచించారు. ఓటర్ సీక్రేసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని, సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్ లో ఉన్న ఓటర్ లకు స్లిప్పులు ఇచ్చి ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ ల ప్రిపరేషన్, స్టాట్యూటరీ, అన్ స్టాట్యూటరీ సామాగ్రి, ఎన్నికల సంబంధ నివేదికల పూరింపు, డైరీల నమోదు లపై అధికారులకు అవగాహన కల్పించారు.బ్యాలెట్ బాక్స్ సీలింగ్ పై హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో 49 వార్షికోత్సవ వేడుకలు నిర్వహణ



భద్రాద్రి/కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: ఇల్లందు ఏరియాలోని సింగరేణి పాఠశాలలో 49వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ వీసం.కృష్ణయ్య, సేవ అధ్యక్షురాలు వి.రమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర పాఠశాలలో లేవని, నామమాత్రపు ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని, విద్యతోపాటు అనేక సహపాఠ్య అంశాలలో కూడా మన జిల్లాలోనే కాక, రాష్ట్రంలోనే కాక, జాతీయస్థాయిలోకి కూడా వెళ్లడం గర్వనీయం అని కొనియాడారు. సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యాన్.సి.సి, క్రీడల్లో, వైజ్ఞానిక ప్రదర్శనలో ఇతర పాఠశాలల కంటే ముందంజలో ఉన్నారని కొని ఆడారు. ఇలా ముందంజలో ఉన్న ఈ పాఠశాలలకు రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, సింగరేణి పాఠశాలలో గతంలో సాధించిన విజయాలను, అలాగే విద్యార్థి విద్యార్థులను ప్రశంసిస్తూ మీరు కష్టపడి చదివితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ0లో పాఠశాల విద్యార్థులు చూపించిన ప్రతిభ పాటాలను చూస్తుంటే నాకు నా బాల్యం గుర్తుకొస్తుందని, సింగరేణి పాఠశాలను అభినందించారు. తదుపరి వివిధ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ప్రశంసించారు. వారికి సేవ అధ్యక్షురాలు వి.రమ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. తదుపరి విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందింప చేసే సాంస్కృతిక కార్యక్రమాలు అందరి హృదయాలను రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో డి.జి.యం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్, ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ , డి వై పీఎం సునీల్, ప్రధాన ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయలరాలు విష్ణు ప్రియ, ధనలక్ష్మి, ఇతర ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధితో ఉపాధిలో మెరుగ్గా రాణించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ లోని తరుణ్ హాట్ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలుతో కలెక్టర్ ముచ్చటించారు. మంచి సెంటర్ లో టీ స్టాల్ పెట్టారు ఏలా నడుస్తుంది, ఇంకా ఏమైనా వ్యాపారం విస్తరించాలని ఉందా.. మేము అండగా ఉంటాం.. ధైర్యంగా ముందు అడుగు వేయాలని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇక్కడ ఏన్ని రకాల టీ లు అమ్ముతున్నారు. ప్రస్తుత ఉన్న కాలాన్ని అనుగుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను ఉంచుతూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.టీ స్టాల్ నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. టీ అద్భుతమైన రుచితో బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయాల్లోకి రాకముందు, యువకుడిగా ఉన్నప్పుడు గోడ మీద ఎన్నికల నినాదాలు రాసేవారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గోడల మీద చిన్నారెడ్డి కోసం నినాదాలు రాశారు. తర్వాత స్క్రీన్ ప్రింటింగ్ పనిచేశారు. ఎన్నికలు ముగిశాక ఇంటి మీద రాతలు చెరిపేయాలి. స్క్రీన్ ప్రింటింగ్‌లో సైతం అంతే. అయితే, ఆ రాతలు చెరిపివేసినంత ఈజీగాతెలంగాణ ఉద్యమ చరిత్రను చెరిపివేయవచ్చని ముఖ్యమంత్రి భావిస్తున్నట్టుగా ఉంది. చాయ్ వాలా ప్రధాని అయినా, గోడల మీద రాత లు రాసేవాళ్లు సీఎం అయినా అది ప్రజాస్వామ్య గొప్పతనం. ప్రజాస్వామ్యం వల్లే తామీ స్థాయికి వచ్చామని అనుకోవాలి కానీ, తాము నియంతలమనో, రాజకుటుంబాల నుంచి వచ్చామనో భావించి సామాజిక బహిష్కరణ వంటి ఫ్యూడల్ భావాలను వ్యక్తం చేయకూడదు. తలసాని శ్రీనివాస్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు 'సికింద్రాబాద్ మార్కెట్‌లో ఆలుగడ్డలు అమ్ముకున్న వ్యక్తి కూడా మాట్లాడుతున్నాడు' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ వ్యతిరేకత అనే ఏకైక భావనతో మేధావులు, మీడియా రేవంత్‌రెడ్డి సామాజిక బహిష్కరణ పిలుపుపై నోరు ఎత్తలేని పరిస్థితి. 'నన్ను ఏమైనా అనండి భరిస్తాను.. తెలంగాణను అవమానిస్తే గొయ్యి తీసి పాతి పెడ తా' అని కేసీఆర్ అంటే మీడియాపై దాడి అని నాడు గగ్గోలు పెట్టిన మీడియా.. నేడు సామాజిక బహిష్కరణకు పిలుపు ఇచ్చినా, మీడియా డీఎన్ఏ పరీక్ష చేసుకోవాలని తిట్టినా, ప్రకటనల పేరుతో గొంతు నొక్కినా మౌనంగానే భరిస్తున్నది. కేసీఆర్ నాయకత్వం వల్లనే తెలంగాణ సాకారమైంది. తెలంగాణపై అవగాహన లేనివారు, కేసీఆర్‌ను చిన్నచూపు చూడాలనుకునే వారు, వ్యక్తిగత వ్యతిరేకత ఉన్నవారు దీన్ని అంగీకరించకపోవచ్చు. కానీ 'కేసీఆర్ వల్లనే తెలంగాణ సాధ్యమైందని మరో పార్టీలో ఉన్నా నేనూ అంగీకరించాల్సిందే' అని మహా టీవీలో ఐ.వెంకట్రావుతో జరిగిన ఇంటర్వ్యూలో గతంలో రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి.. కేసీఆర్ స్థానంలో దేవేందర్‌గౌడ్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కొన్ని వందల

చరిత్ర వారి మనోఫలకంపై లిఖించి ఉన్నది. దాన్ని చెరిపేయలేరు .మహాత్మాగాంధీ స్థానంలో పటేల్‌ను నిలిపేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాల స్ఫూర్తితో కేసీఆర్ స్థానంలో ఉద్యమ నాయకుడిగా దేవేందర్‌గౌడ్‌ను నిలిపేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను వివరిస్తూ దశాబ్దం క్రితం నేను ఓ వ్యాసం రాస్తే ప్రస్తుత బీజేపీ నాయకుడు, అప్పటి దేవేందర్‌గౌడ్ పీఏ ఫోన్ చేసి తెలంగాణ ఉద్య మ చరిత్రలో దేవేందర్ గౌడ్‌కు స్థానమే లేదా? అని ప్రశ్నించారు. టీడీపీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ కోసం పార్టీ పెట్టి, ప్రజారాజ్యంతో పొత్తు, స్వయంగా ఓడిపోయి తిరిగి టీడీపీలో చేరారు దేవేందర్‌గౌడ్. 'నన్ను ఎదిరించి ఎవరు బయటకు వెళ్లినా దేవేందర్ గౌడ్‌లా తిరిగి నా వద్దకు రావలసిందే' అని బాబు చెప్పినట్టుగా ఉన్నదని, ఇది మిగిలిన నాయకులను భయపెట్టడానికి ఉపయోగపడింది తప్ప తెలంగాణ ఉద్యమానికి ఏ విధంగానూ ఉపయోగపడలేదని ఆయనకు వివరించాను. టీడీపీ నుంచి బయటకు వెళ్లాలనుకున్న తెలంగాణ నాయకులు సైతం దేవేందర్‌గౌడ్ ఉదంతంతో ఆందోళన చెందారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే రేవంత్‌రెడ్డి ప్రధానంగా చెరిపేసే పని చేపట్టారు. 'కేసీఆర్ ఆనవాలు లేకుండా చేస్తాను' అని శాసనసభ లోనే ప్రకటించారు. తెలంగాణ అధికార చిహ్నం మార్పుతో శ్రీకారం చుట్టాలని అనుకున్నారు. అధికార చిహ్నం నుంచి చార్మినార్‌ను తొలగించాలని నిర్ణయిస్తే బీజేపీ స్వాగతించింది. కాంగ్రెస్ హైకమాండ్ ఈ నిర్ణయానికి బ్రేక్ వేసింది. పరువు నిలుపుకోవడం కోసం వాయిదా అని ప్రకటించారు. డిసెంబర్‌లో అధికార చిహ్నం మారుస్తామని ఆరు నెలల కిందట ప్రకటించారు. డిసెంబర్ వెళ్లి మూడు నెలలవుతున్నది. వీరికి మాత్రం ఇంకా డిసెంబర్ రాలేదు. వచ్చే అవకాశాలు కూడా లేవు. ఏడాదిన్నర గడుస్తున్నా రేవంత్‌రెడ్డికి ఇంకా పాలనపై పట్టు రాలేదు. సహజంగానే కాంగ్రెస్‌లో అందరూ సీఎంలే. ఈసారి సీనియర్లు మంత్రులు అయి తే, కాంగ్రెస్‌లో అందరికంటే తక్కువ సీనియారిటీ ఉన్న రేవంత్‌రెడ్డి సీఎం. ఒక్క వైఎస్‌ఆర్‌ను మినహాయిస్తే ఒకటిన్నర సంవత్సరాలు సీఎం అంటే కాంగ్రెస్ చరిత్రలో చాలా ఎక్కువ కాలం అనే అనుకోవాలి. చెరిపేసే పనులపై దృష్టి పెట్టిన సీఎంకు పాలనపై పట్టు చిక్కడం లేదు. టీడీపీ, కాంగ్రెస్‌ల్లో రేవంత్‌రెడ్డి అతి తక్కువ కాలంలో ఎదగడానికి బూతులు, దూకుడు ఉపయోగపడ్డాయి. రాజకీయ మెట్లు ఎక్కడానికి ఉపయోగపడిన బూతులు సీఎం పదవిలో సైతం ఉపయోగపడతాయని భావిస్తున్నారు. పిడుక్కీ, బియ్యానికి ఒకే మంత్రం పని చేయదు. రాజకీయ ప్రత్యర్థులను బూతులు తిడితే మీడియాలో హైలైట్ కావచ్చు కానీ పాలనపై పట్టు చిక్కదు, విషయ పరిజ్ఞానం లభించిన అవకాశాన్ని రేవంత్ ఇప్పటికైనా ఉపయోగించుకొని తెలంగాణకు నేనిది చేశాను, 'ఇది నా ముద్ర' అని చెప్పుకునేట్టు చేయాలి. సివిల్ సర్వీస్ అధికారులకు రాజకీయ నాయకుల మీద చాలా చిన్న చూపు ఉంటుంది. పైకి వినయంగా కనిపించినా నాయకులు లేనప్పుడు వారిపై జోకులు వేసుకొని నవ్వుకోవడం అధికారులకు సర్వ సాధారణం. అదే విషయ పరిజ్ఞానం ఉన్న నాయకుల ముందు అధికారులు తోక జాడించరు. తమ హద్దుల్లో ఉండి పనిచేస్తారు. అధికారంలో ఉన్న నాయకుల ప్రాపకం కోసం అధికారులు ప్రయత్నించడం సర్వ సాధారణం. కానీ నాయకుల వద్ద విషయ పరిజ్ఞానం లేకపోతే వారి ప్రాపకం కోసం ప్రయత్నించే అధికారులు సైతం తమ అంతర్గత చర్చల్లో విషయ పరిజ్ఞానం లేని నాయకులను చిన్న చూపు చూస్తారు. అధికార వ్యవస్థపై స్వయంగా ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పోలీస్ అధికారులు ట్రైనింగ్ పూర్తి కాకముందే యూనిఫాం ధరించి పోలీస్ స్టేషన్లలో కూర్చొని ల్యాండ్ సెటిల్‌మెంట్లు చేస్తున్నారని, అధికారులు ఏసీ గదులు వీడటం లేదని, ఒక తప్పు చేయమని చెప్తే మూడు తప్పులు చేద్దామంటున్నారని అధికార వ్యవస్థపై అసంతృప్తి వ్యక్తం చేశా రు. పరిపాలన సాగేది మొత్తం అధికార వ్యవస్థ చేతుల మీదుగానే. ఆ వ్యవస్థ పైనే సీఎంకు అసంతృప్తి ఉంటే ప్రజలకు ఎలా ఉంటుందో అర్థమవుతూనే ఉన్నది. అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు కావస్తున్నా పాలన మీద సీఎంకు పట్టు లభించలేదు .రేవంత్‌రెడ్డి టీడీపీలో చాలా స్వల్ప కాలంలో ఎదిగారు. అప్పటివరకు మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎదురులేని నాయకుడిగా ఉన్న నాగం జనార్దన్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డిని వెనక్కి నెట్టి స్వల్ప కాలంలో బాబుకు దగ్గరయ్యారు. జిల్లా పరిషత్తు సమావేశంలో ఒకసారి అదే జిల్లాకు చెందిన డీకే అరుణ పైకి ఏకంగా దూసుకువెళ్లారు. రావుల చంద్రశేఖర్‌రెడ్డి వెనక్కి తీసుకువచ్చారు. నిజానికి డీకే అరుణ కూడా అలా దూకుడు గా వ్యవహరించే నాయకురాలు. బాబు అధికారంలో ఉన్నప్పుడు ఆయన వాహనం ఎదురుగా బైఠాయించి అడ్డుకున్నారు. అలాంటి డీకే అరుణ మంత్రిగా ఉండటం వల్ల రేవంత్‌రెడ్డి స్థాయిలో దూకుడు ప్రదర్శించలేకపోయారు. మంత్రిగా ఉన్న అరుణ హుందాగా ఉండాలని భావిస్తే, సీఎంగా ఉండి రేవంత్ బూతులు నమ్ముకున్నారు. వార్తలు వస్తుంటే ఇంట్లో టీవీలు మూసేస్తున్నారని రేవంత్‌రెడ్డి చెప్పింది అక్షర సత్యం. అయితే అలా మూసేస్తున్నది ఆయన బూతులు వినలేకనే. ఇటీవల ఒక టీవీ చర్చలో రాజకీయ విశ్లేషకుడు పాపారావు మాట్లాడుతూ బూతులు రేవంత్‌రెడ్డికి మాత్రమే కాదని, ప్రజలకు కూడా వస్తాయని, ఒకసారి ప్రజల్లోకి వెళ్లి వినాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. కాబట్టి ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ఎంత త్వరగా గ్రహిస్తే అంతమంచిది.

రాగి చెంబులో పాలు పోయకూడదనే నియమం గురించి తెలుసుకొని దానికి అనుగుణంగా పూజ చేయడం మంచిది. భక్తితో శివుని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం. ఏదైనా సందేహం ఉంటే పూజారులు లేదా పెద్దల సలహా తీసుకోవడం మంచిది. అయితే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి.పాలు వస్తువులలోని నెగటివ్ ఎనర్జీని తొలగిస్తాయని నమ్మకం. అలాగే పాలు దాదాపు ప్రతి పూజలోనూ ఉపయోగిస్తారు. పాలు స్వచ్ఛతకు, పవిత్రతకు చిహ్నంగా భావిస్తారు. రాగి ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ రాగికి కొన్ని పరిమితులు ఉన్నాయి. కొన్ని పదార్థాల తో రాగి చర్య జరుపుతుంది. పాలు ఏ వస్తువు నుండైనా నెగటివ్ ఎనర్జీని గ్రహిస్తాయి. రాగి చెంబు చుట్టూ ఏదైనా అశుద్ధం ఉంటే రాగి చెంబులో పాలు పోసినప్పుడు ఆ అశుద్ధం పాలతో కలిసిపోతుంది. దీనివల్ల పాలు అపవిత్రమవుతాయి. అలాంటి పాలను శివలింగానికి సమర్పించడం మంచిది కాదు. శివునికి సమర్పించే పాలు స్వచ్ఛంగా, పవిత్రంగా ఉండాలి. అందుకే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదు. హాశివరాత్రి రోజున శివుడిని భక్తితో పూజించడం వల్ల ఆయన అనుగ్రహం పొందవచ్చు. శివలింగానికి స్వచ్ఛమైన పాలతో అభిషేకం చేయడంఎంతో పుణ్యప్రదమనిభక్తులు విశ్వసిస్తారు. అయితే రాగి చెంబులో పాలు పోసి అభిషేకం చేయకూడదు. వేరే లోహపు పాత్రలో అంటే వెండి లేదా మట్టి పాత్రలో పాలు పోసి శివలింగానికి సమర్పించవచ్చు.

## జిల్లాస్థాయిలో వాలీబాల్, కబడ్డీ, లాంగ్ జంప్ పోటీలు

పెదకూరపాడు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: ఈనెల 22,23 తేదీలలో జిల్లా స్థాయిలో వాలీబాల్,కబడ్డీ, 100 మీటర్ల పరుగు పందెం,లాంగ్ జంప్ పోటీలను నిర్వహించనున్నట్లు జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెదకూరపాడులోని జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య స్పోర్ట్స్ అకాడమీ క్రీడా ప్రాంగణంలో గుంటూరు నెహ్రూ యువ కేంద్రం సౌజన్యముతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో పోటీలు జరుగుతాయని వివరించారు.పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థాయిలో గెలుపొందిన వారికి కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్లతోపాటు, షీల్డ్ లను కూడా బహుకరించనున్నట్లు ఆయన వివరించారు.పల్నాడు జిల్లా స్థాయిలో జరిగే ఈపోటీలలో ఉత్సాహవంతులైన యువతి, యువకులు పాల్గొనవచ్చునని పురుషులకు,మహిళలకు వేరువేరుగా ఈపోటీలు జరుగుతాయని వారు తెలిపారు.వివరాలకు 8886777 767, 9848977677, 8008094045 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని అనిల్ కుమార్ కోరారు

## ప్రజల రక్షణ కోసమే షీ టీం



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: ప్రజల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో రామగిరి, బేగంపేట్ క్రాస్ రోడ్ లోని కాకతీయ స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి

పెగడపల్లి (ధర్మపురి), యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా ఏ. శ్రీనివాసరెడ్డిని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి. గౌతమ్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికలలో జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా పెగడపల్లి ఎంపీడీఓ ఎ.శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బి. చిరంజీవి ఎంపీడీవో రాయికల్, కోశాధికారిగా వి.రామకృష్ణ ఎంపీడీవో కోరుట్ల, ఉపాధ్యక్షులుగా యన్.రమాదేవి ఎంపీడీవో జగిత్యాల రూరల్, బి. లచ్చాలు ఎంపీడీవో బీర్పూర్, జాయింట్ సెక్రటరీగా ఆర్. పద్మావతి ఎంపీడీవో మేడిపల్లి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇ.స్వరూప ఎంపీడీవో కొడిమ్యాల, ప్రచార కార్యదర్శిగా ఎం. శంకర్ ఎంపీడీవో కథలాపూర్, ఈసీ మెంబర్లుగా పి. రవీందర్ ఎంపీడీవో ధర్మపురి, సి ఎస్ రామ్ రెడ్డి ఎంపీడీవో గొల్లపల్లి, స్వాతి ఎంపీడీవో మల్యాల, కే.ఎస్ వెంకటేశ్వరరావు ఎంపీడీవో వెలగటూర్ ఎన్నికయ్యారు ఎన్నిక కాబడిన సభ్యులు మూడు సంవత్సరాలు పాటు పదవిలో కొనసాగుతారని ఎన్నికల అధికారి ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఏడాదికి రెండు సార్లు సీబీఎస్ఈ పరీక్షలు

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: విద్యార్థులకు సెంట్రల్ బోర్ట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్సీ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్సీ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహిం చినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## దేశీయ ఫార్మాకు కష్టకాలం!

### ట్రంప్ 25 శాతం సుంకం విధించనుండటంతో ఎగుమతులపై ప్రభావం



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: దేశీయ ఫార్మా రంగానికి కష్టకాలం మొదలైంది. అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఫార్మా సంస్థలపై పిడుగుపడినట్లు అయింది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే సెమికండక్టర్లు, ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులపై 25 శాతం లేదా అంతకంటే ఎక్కువగా పన్ను వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికా జనరిక్ ఔషధ మార్కెట్‌పై ఆధారపడివున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. 2024లో భారత్ నుంచి అమెరికాకు 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 31 శాతంగా ఉన్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో అక్కడి మార్కెట్లో విక్రయించనున్న జనరిక్ ఔషధ ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉన్నది. దీంతో అమెరికన్లు దేశీయ జనరిక్ ఔషధాల కొనుగోలు తగ్గించి, అక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశాలుంటాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. యూఎస్‌లో వినియోగిస్తున్న జనరిక్ ఔషధాల్లో సగం భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్నవే కావడం విశేషం. దీంతో ఏటా అమెరికా 408 బిలియన్ డాలర్ల ఆదా అవుతున్నది. కంపెనీలపై ప్రతికూల ప్రభావం..: టారిఫ్‌ల దెబ్బతో సన్‌ఫార్మాస్యూటికల్స్, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, బయోకాన్ వంటి సంస్థలు భారీగా నష్టపోనున్నాయి. 2024లో సన్‌ఫార్మాకు వచ్చిన మొత్తం ఆదాయంలో అమెరికా నుంచి 32 శాతం సమకూరింది. ఈ టారిఫ్‌లపై కంపెనీ ఎండీ దిలీప్ సంఘ్వీ మాట్లాడుతూ..అదనపు సుంకాలు విధించడంతో సంస్థపై పడనున్న భారాన్ని వినియోగదారులపై మోపనున్నట్లు చెప్పారు. ఫార్మా ఉత్పత్తుల ధరలు పెంచకతప్పదని ఆయన సంకేతాలిచ్చారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ ఫార్మా సంస్థలతోపాటు కొనుగోలుదారులపై కూడా పడనున్నదన్నమాట. 100 దేశాలకు తన ఔషధాలను ఎగుమతి చేస్తున్న సంస్థకు వచ్చే మొత్తం ఆదాయంలో వీటి వాటా 72.7 శాతంగా ఉండటం విశేషం. అలాగే డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌కు వచ్చిన ఆదాయంలో 47 శాతం ఉత్తర అమెరికా నుంచి సమకూరుతున్నది. వీటిలో ఆంకాలజీ, ఇమ్యునాలజీ థెరపీకి సంబంధించిన జనరిక్ ఔషధాలు అత్యధికంగా అమ్ముడవుతున్నాయి. దేశంలో మూడో అతిపెద్ద ఔషధ సంస్థ సిప్లా ఆదాయంలో 30 శాతం ఉత్తర అమెరికా నుంచి సమకూరుతున్నది.

## ద్వారంపూడిలో అతిపెద్ద ఆదియోగి విగ్రహం

### కోయంబత్తూరు నమూనాలో ఏర్పాటు శివరాత్రి రోజు ఆవిష్కరణ

రాజమండ్రి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 20: తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహం ఏర్పాటయ్యింది. 60 అడుగుల ఎత్తు, 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్మించారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో ఉన్న ఆదియోగి విగ్రహ నమూనా ఆధారంగా అచ్చం అలాంటి విగ్రహాన్నే ద్వారపూడిలో ఏర్పాటు చేశారు. కోయంబత్తూరులో ఉన్న విగ్రహం 112 అడుగుల ఎత్తు, 82 అడుగుల వెడల్పులో ఉంటుంది. అదే నమూనాను బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో పూర్తిగా సిమెంట్ తో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు. ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండపేట మండలానికి చెందిన ఈ ద్వారపూడి.. రాజమహేంద్రవరం నుంచి 20 కిలోమీటర్లు, అనపర్తికి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుంది.

# అల్లుఅర్జున్‌కు మరో ఘనత

## ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్" పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ చెప్పిన కొన్ని విషయాలు.."ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. ఈ ఇంటర్వ్యూలో బన్నీ ఇంకేం చెప్పుకొచ్చాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# గోలీమార్ సిక్వేల్ రెడీ అవుతున్న పూరీ



అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ ప్రస్తుతం ఒక సాలిడ్ కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆయన గత చిత్రాలైన లైగర్, డబుల్ ఇస్మార్ట్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఎలాగైన మళ్లీ హిట్టు కొట్టాలనే కసితో పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆయన లేటెస్ట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటికి వచ్చింది. పూరీ జగన్నాథ్ గోపిచంద్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం గోలిమార్. ప్రియమణి కథానాయికగా నటించగా.. బెల్లంకొండ సురేష్ బాబు ఈ సినిమాను నిర్మించాడు. 2010లో విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా గోపిచంద్ కెరీర్‌లో మరిచిపోలేని చిత్రంగా మిగిలింది. పోలీస్ మాఫీయా బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో గంగారాం అనే పోలీస్ పాత్రలో ఆకట్టుకున్నాడు గోపిచంద్. అయితే ఈ సినిమా వచ్చి 15 ఏండ్ల అవుతున్న తర్వాత ఈ సినిమాకు పూరీ జగన్నాథ్ సీక్వెల్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. గోపిచంద్ కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సీక్వెల్‌ను కూడా బెల్లంకొండ సురేష్ నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# పింక్ సినిమా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా: కీర్తి కుల్హారి



పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. " ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులందరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.

# దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

## ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..

బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉ




ంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.

# మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ : సమంత



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే..



ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళు తుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.